జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 24 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 5

## ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** టీజీ ఎస్ఆర్టీసీ జేఏసీ సమ్మె నేపథ్యంలో నగరంలోని బైపాస్ రోడ్డులో గల ఆర్టీసీ నూతన బస్టాండ్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. స్థానిక పరిస్థితులపై ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. బందోబస్త్ లో వున్న పోలీస్, అధికారులు సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్టీసీ జేఏసీ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రైవేట్ డ్రైవర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,పూర్తిస్థాయిలో పోలీస్ రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అదేవిదంగా ప్రజా రవాణా వ్యవస్థకు (బస్సులు) ప్రభుత్వ అస్తులకు నష్టం కలిగించడం,ఆటంకాలు సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి కి ఆదేశించారు.



# ప్రజల ముంగిటకే 'ప్రజా దర్బార్'

- ఈ నెల 25 నుంచి నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి
- ఒకే వేదికపైకి అధికార యంత్రాంగం.. క్షేత్రస్థాయిలోనే సమస్యలకు చెక్ పెట్టేలా వ్యూహం
- కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలకు స్వస్తి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి :** "ప్రభుత్వం అంటే ప్రజల కోసం.. ప్రజల వద్దకే పాలన" అనే ఇందిరమ్మ రాజ్యపు ఆశయాన్ని నిజం చేస్తూ పాలేరు నియోజకవర్గంలో సరికొత్త ప్రజా పాలన శకానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శ్రీకారం చుట్టారు. సామాన్యులు తమ చిన్న చిన్న సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే పని లేకుండా, అధికారులందరినీ ప్రజల ముంగిట నిలబెట్టేలా క్షేత్రస్థాయిలో 'ప్రజా దర్బార్'

మిగతా 2 లో...

## శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

### జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జ్యోతి

- జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు
- సమాజ అభివృద్ధికి భగీరథ మహర్షి చూపిన మార్గం ఆదర్శం
- బిసి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి పేర్కొన్నారు.గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో కలెక్టరేట్ నందు శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా

మిగతా 2 లో...

## నిరుపేదల ఆనందం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం... డాక్టర్ మట్టా



**సత్తుపల్లి ఏప్రిల్23(ప్రజా జ్యోతి)** నిరుపేదల ఆనందం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్లమడ గ్రామంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయగా, వాటిని డాక్టర్ మట్టా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక కుటుంబానికి ఇల్లు కట్టుకోవడం చిరకాల వాంఛ కోరిక, దానిని నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ అని, నిరుపేదలు అభివృద్ధి చెందేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. నిర్మాణం త్వరగా పూర్తి చేసిన

మిగతా 2 లో...

## నర్సరీల ద్వారానే గ్రామాల్లో పచ్చదనం

- మొక్కలను పెంచి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలి
- ఖమ్మం డిఆర్డీఏ పీడీ శ్రీరామ్
- బోనకల్ వచ్చిన డిఆర్డిఏ పిడి శ్రీరామ్ ను సన్మానించిన సర్పంచ్, ఉపసర్పంచ్ దంపతులు



**బోనకల్, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరామ్ బోనకల్ గ్రామంలోని నర్సరీని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణ, నిర్వహణ విధానాలను పరిశీలించారు. నర్సరీలో ఉన్న వివిధ రకాల మొక్కల పెంపకం, నీటి సరఫరా, శుభ్రత తదితర అంశాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి మొక్కను సమర్థవంతంగా సంరక్షించి, గ్రామాల హరితాభివృద్ధికి ఉపయోగపడేలా చర్యలు

మిగతా 2 లో...

## ప్రజల ముంగిటకే 'ప్రజా దర్బార్'

(మొదటి పేజీ తరువాయి...)

కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ మొదలు కొని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపైకి రానున్నారు. రెవెన్యూ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల విజ్ఞప్తులు, కొత్త రేషన్ కార్డులు, స్థానిక మౌలిక సదుపాయాల వరకు.. ఏ రకమైన సమస్యకైనా తక్షణ పరిష్కారమే ధ్యేయంగా మంత్రి గారు ఈ వేదికను తీర్చిదిద్దారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పర్యవేక్షించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం విశేషం. ఈ నెల 25వ తేదీ శనివారం రెండు ప్రధాన కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. నేలకొండపల్లి మండలం రాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు తొలి దర్బార్ జరుగుతుంది. ఈ కేంద్రానికి రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తమ సమస్యలతో హాజరుకావచ్చు. మధ్యాహ్నం 3:30 నుండి తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 3:30 గంటల నుండి రాత్రి 7:30 వరకు రెండో వేదిక సిద్ధమైంది. ఈ కేంద్రానికి సుబ్లేడు, లక్ష్మీదేవిపల్లి తండా, రఘునాథపాలెం, హస్నాబాద్, ఇస్లావత్ తండా, మహమ్మదాపురం, మేకల తండా, మేడిదపల్లి, చంద్రు తండా, జోగులపాడు, పాతర్లపాడు, గోల్ తండా, జల్లెపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తరలిరానున్నారు. "తన నియోజకవర్గంలో ఏ ఒక్క పౌరుడు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకూడదనే ఆకాంక్షతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను" అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అధికారులందరూ పూర్తి సమాచారంతో క్షేత్రస్థాయికి రావాలని ఆయన ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

## నిరుపేదల ఆనందం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం...డాక్టర్ మట్టా

(మొదటి పేజీ తరువాయి...)

సంఘపు వీరయ్య, మహాలక్ష్మి, సాదు లక్ష్మి కుటుంబానికి అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్క నిరుపేద అభివృద్ధి చెందాలని సీఎం రేవంత్ రెడ్డి అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాలని, సంక్షేమ పథకాలను ప్రజా పాలనలో అందిస్తున్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు అభిమానులు ఉన్నారు.

## నర్సరీల ద్వారానే గ్రామాల్లో పచ్చదనం



(మొదటి పేజీ తరువాయి...)

తీసుకోవాలని సూచించారు. అలాగే, నర్సరీల ద్వారా గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని తెలిపారు. మొక్కలను గ్రామ ప్రజలకు పంపిణీ చేసి, ప్రతి ఇంటా చెట్లు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం బోనకల్‌కు వచ్చిన డిఆర్డీఏ పీడీ శ్రీరామ్‌కు , ఏ పీ డి రామకృష్ణ ను బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోత్ కొండ దంపతులు పుష్పగుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి, హరిత కార్యక్రమాలపై ఆయన సర్పంచ్, ఉప సర్పంచ్ దంపతులు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల ఎంపీడీవో రురావత్ రమాదేవి, ఏపీవో బసవోజు కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భగీరథ మహర్షి ఆశయాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి...)

అశోక్, సోమ శ్రీనివాసరావు, వేముల యాకయ్య, పెద్ది శ్రీనివాస్ , ఎన్. బాలకృష్ణ, బి.విజయ్ కుమార్ , అనిశెట్టి లక్ష్మీనారాయణ , టి. రంగనాథ స్వామిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి మాట్లాడుతూ శ్రీ భగీరథ మహర్షి విశిష్టతను కొనియాడారు. సమాజ అభివృద్ధి కోసం వారు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిసి కుల సంఘాల నాయకులు,అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ జయంతి, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవం




**పాలేరు ఆర్.సి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి** సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ 57వ ఆవిర్భావ దినోత్సవం మరియు మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు, రష్యాలో శాస్త్రీయ సోషలిస్టు సమాజ నిర్మాణానికి పునాది వేసిన కామ్రేడ్ లెనిన్ 156వ జయంతి సందర్భంగా పాలేరు గ్రామంలో గురువారం పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి బత్తుల రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం 1969 ఏప్రిల్ 22న పైలా వసుదేవ రావు, చారు మజుందార్, చంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు వంటి నాయకత్వంలో సీపీఐ(ఎంఎల్) పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. ఆ రోజునుంచి నేటివరకు అనేక ఉద్యమాలు నిర్వహించి ఆదివాసీలు, గిరిజనులు, పేదలకు లక్షలాది ఎకరాల భూమి పంచిపెట్టే పోరాటాలు జరిగాయని చెప్పారు. ఈ పోరాటాల్లో రామ నరసన్న, ఎల్లన్న, రవన్న, కోటన్న, లింగన్న, పొట్లపల్లి శ్రీశైలం, కేతుబోయిన రాధాకృష్ణ తదితరులు సహా ఇప్పటివరకు సుమారు 16 వేల మంది అమరులయ్యారని పేర్కొన్నారు.కేంద్రంలో బీజేపీ–ఆర్ఎస్ఎస్ మతోన్మాద పాలన సాగిస్తూ దేశ సంపదను కార్పొరేట్ వర్గాలకు కట్టబెట్టే విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. దోపిడీ, అణిచివేత కొనసాగినంతకాలం ప్రజా పోరాటాలు పుట్టుకొస్తూనే ఉంటాయని అన్నారు. రైతులపై ప్రభావం చూపే మూడు వ్యవసాయ చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకురాగా రైతులు వీరోచితంగా పోరాడి వాటిని రద్దు చేయించుకున్నారని గుర్తుచేశారు. అదే విధంగా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి భద్రత లేకుండా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని విమర్శించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చలేదని అన్నారు. తెలంగాణలో కూడా రేవంత్ సర్కార్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రెండున్నర సంవత్సరాలు గడిచినా పూర్తిగా అమలు చేయలేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు బత్తుల ఉప్పయ్య, దోమల వెంకన్న, భక్తుల వీరన్న, చేపల కృష్ణయ్య, చల్ల శ్రీను, అద్దంకి వెంకటాచారి, బత్తుల సురేందర్, సురకంటి కోటిరెడ్డి, బుక్య బద్దు, భూక్య లక్ష్మ, బుక్య ఫుల్ సింగ్, చాపల పెదరామన్న, బత్తుల పెద్ద వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతుల నుంచి ప్రభుత్వం మొక్కజొన్నలను కొనుగోలు చేస్తుంది

- రైతుల పోరాటంతోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం
- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**బోనకల్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని పెద్ద బీరవల్లి సొసైటీ పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. పెద్ద బీరవల్లి సొసైటీ పరిధిలోనే జానకిపురం సీతానగరం పెద్ద బీరవల్లి అన్నదాతలు రెండు రోజుల క్రితం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మధిర గ్రాస్ రోడ్డు వద్ద రెండు గంటలపాటు రాస్తారోకో చేసిన సంగతి వీధితమే. ఈ పోరాటానికి స్పందించి మార్క్ఫెడ్ డిఎం శ్యామ్ కుమార్ రెండు రోజులలో మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ మేరకు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ప్రభుత్వం మొక్కజొన్నలను కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని కోరారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద చిన్న చిన్న లోపాలు జరుగుతున్న ఆ లోపాలను సరి చేసుకుంటూ రైతులకు న్యాయం చేసే విధంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతుల వినియోగించుకునే విధంగా తమ ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద బీరవల్లి జానకిపురం సీతానగరం సర్పంచులు చింతలచెరువు కోటేశ్వరరావు, కర్లకుంట సులోచన, కొమ్మగిరి బిక్షమయ్య, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నూతి సత్యనారాయణ, కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, సొసైటీ సీఈఓ దారెల్లి అశోక్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కల్లూరు ప్రభుత్వ కళాశాల బ్రోచర్ ఆవిష్కరణ

- అడ్మిషన్లు పెంచేందుకు తహసీల్దార్, ఎంఈఓ సహకారం





**కల్లూరు ఏప్రిల్ 23: ప్రజా జ్యోతి** అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా కల్లూరు ప్రభుత్వ కళాశాల బ్రోచర్‌ను తహసీల్దార్ బ్రహ్మేశ్వర రావు, మండల విద్యాధికారి నివేదిత గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వేముల శేఖర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య, ఉచిత సౌకర్యాలు,అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలల వైపు మొగ్గు చూపేలా చైతన్యపరచాలని, అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. నూతన బ్రోచర్ లో కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, సౌకర్యాలు సాధించిన విజయాలను పొందుపరిచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు లెక్చరర్ శ్రీనివాస్ రావు, సివిక్స్ లెక్చరర్ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## మండే ఎండలు జర జాగ్రత్త పిల్లలు

**వేంసూర్ ఏప్రిల్ 23 ప్రజాజ్యోతి** ఏప్రిల్ నెలలలో ఎండలు బాగా పెరుగుతున్నాయి రోజురోజుకీ ఎండలు ముదురుతున్నాయి వేంసూరు మండల పరిధిలోని ఎండలు బాగా ఎక్కువగా ఉన్నాయి. ఈరోజు నుంచి పిల్లలకి స్కూల్ సెలవులు ఇవ్వటంతో పిల్లల జాగ్రత్తగా ఉండాలని తల్లిదండ్రులకు సూచన ఇస్తున్నారు. రోజురోజుకీ ఎండలు విశ్వరూపం చూపిస్తున్నాయి ఇప్పటికే ఆరోగ్యశాఖ హెచ్చరికలు జారీ చేశారు ఎండ సమయంలో బయటకు రావద్దని అందరికీ ఆదేశించారు వేసవి కావడంతోనే పిల్లలకు సెలవులు ఎక్కువగా ఉంటాయి కాబట్టి పిల్లలు బయట తిరిగే ప్రమాదం ఉంది కాబట్టి తల్లిదండ్రులు పిల్లలు మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్లు సూచిస్తున్నారు ఎండలు ప్రభావం ఎక్కువగా ఉంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని అధికారులు ఆదేశిస్తున్నారు ఏప్రిల్ మే నెలలో ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి పిల్లలు మరియు వృద్ధులు మరి జాగ్రత్త ఉండాల్సిన బాధ్యత ఉందని ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లలు మధ్యాహ్నం సమయంలో బయటకు రాకుండా చూడాలని అధికారులు ఆదేశించారు



## కలెక్టరేట్ వద్ద నిరసనను జయప్రదం చేయండి

- ప్రభుత్వం 25 క్వింటాల నిబంధనను ఎత్తివేయాలి
- పండించిన మొత్తం పంటను కొనుగోలు చేయాలి
- కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బంది కలగ కుండా అన్ని ఏర్పాట్లు చేయాలి
- బోనకల్ మండల టిఆర్ఎస్ నాయకులు డిమాండ్




**బోనకల్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో అత్యధికంగా పండించిన మొక్కజొన్న పంట రైతుల పాలీట శాపంగా మారిందనీ మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలులో ఎకరాకి 25 క్వింటాళ్ల నిబంధనని ఎత్తివేసి రైతులకు మేలు చేసే విధంగా పరిమితి లేకుండా పండించిన పంటను కొనుగోలు చేయాలని, అన్ని మార్క్ ఫెడ్లను ఓపెన్ చేసి కొనుగోలు కేంద్రాలకు బస్తాలని పంపి రైతులకు ఇబ్బంది కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలనీ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాడు చివరి గింజ వరకు కొని రైతులను రాజులుగా చేసిందని, రైతుల కు మద్దతుగా శుక్రవారం జరగబోయే ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముట్టడి నిరసన కార్యక్రమానికి బోనకల్ మండల బీఆర్ఎస్ నుంచి అన్ని గ్రామశాఖల ఆధ్వర్యంలో ప్రజలు హాజరై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ బోనకల్ మండల బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.

## భైరవునిపల్లిలో వైభవంగా గంగమ్మ జాతర

- గజ్జల లాగులతో యాదవ సోదరుల నృత్యాల సందడి!




**నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి:**మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామంలో గంగమ్మ తల్లి జాతర గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే ఈ వేడుక ఈసారి మరింత కోలాహలంగా సాగింది. గ్రామంలోని పురవీధులన్నీ భక్తుల రాకతో, ఆధ్యాత్మిక చైతన్యంతో ఉప్పొంగిపోయాయి.యాదవ సోదరుల సాంప్రదాయ వేషధారణఒంటిపై రంగురంగుల దుస్తులు, కాళ్లకు గజ్జల లాగులు ధరించి, చేతిలో కర్రలు పట్టి వారు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పు వాయిద్యాల తీన్మార్ దరువులకు అనుగుణంగా గజ్జల సవ్వడి చేస్తూ వారు ఆడుతుంటే, గ్రామ వీధులన్నీ మారుమోగిపోయాయి. ఈ ఆటపాటలను చూసేందుకు గ్రామస్థులు ప్రజలు సైతం పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహిళలు కొత్త బట్టలు ధరించి, బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలోని పశుసంపద అంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ సంఘం ప్రతినిధులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.జాతర సందర్భంగా భైరవునిపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బంధుమిత్రుల రాకతో ఇళ్లన్నీ సందడిగా మారాయి. ఎటు చూసినా భక్తి పాటలు, డప్పు చప్పుళ్లతో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. యువకులు, చిన్నపిల్లలు ఈ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొని జాతరను జయప్రదం చేశారు.



# యశోద హాస్పిటల్ లో గొంతు క్యాన్సర్ కు రేడియేషన్ థెరపీతో అరుదైన చికిత్స

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఖమ్మం ప్రాంతం చెందిన 86 సంవత్సరాల వృద్ధురాలు శ్వాస తీసుకోవడంతో ఇబ్బంది పడుతూ గొంతు నొప్పితో బాధ పడుతూ హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ను సంప్రదిం చంగా అక్కడ వైద్య బృందం యం ఆర్ ఎల్ ఐ ఎన్ ఏ సి రేడియేషన్ థెరపీలో సరికొత్తదైన పరికరం తో అరుదైన శాస్త్ర చికిత్స అందించామని తెలిపారు . ఆమె గొంతులో ఒక పెద్ద కణితి శ్వాస మార్గానికి అడ్డుగా ఉన్నట్లు గుర్తించారు .ఆమెకు అత్యవసరంగా ట్రాకియోస్టమీ ( శ్వాసనాళికను తెరవడం) చేశారు . తదుపరి పరీక్షలలో హైపోఫారింజియల్ క్యాన్సర్ స్వరపేటికకు (లారింక్సు) వ్యాపించి , అడ్డంకిని కలిగిస్తున్నట్లు తేలింది . అంతటి వృద్ధాప్యం మరియు బలహీనమైన ఆరోగ్య పరిస్థితిలో , ఉపశమన చికిత్స మాత్రమే చేయగలమని ,నయం చేయడం కష్టమని భావించారు . సాధారణ పద్ధతిలో చికిత్స చేయడం సవాలుతో కూడుకున్నది . మొదట ఆమెను ఐసియు లో స్థిరీకరించి , క్యాన్సర్ను నిర్ధారించడానికి పి ఈ టి సి టి (పెటక్ట ) స్కాన్, బయాప్సీతో నెమ్మదిగా పరీక్షించారు . ఆమె వయస్సు మరియు ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని , రేడియేషన్ థెరపీ ఒక్కటే మార్గం కావడంతో తరువాత దాని కొంచెం సైడ్ కి తరలించారు . ఆమెకు కొద్ది రోజుల్లోనే హైపోఫ్రాక్షనేటెడ్ రేడియోథెరపీతో చికిత్స అందించారు . ఆమె క్రమంగా తీవ్ర అనారోగ్యం నుండి కోలుకుని మళ్లీ నడవడం ప్రారంభించారు . చికిత్స పూర్తయిన 3 నెలల తర్వాత చేసిన ఫాల్ అప్లో ఆమె క్యాన్సర్ నుండి పూర్తిగా విముక్తి పొందారని అన్నారు . మెదడు కణితులు , ప్రోస్టేట్ , ఊపిరితిత్తులు , కాలేయం క్యాన్సర్ల వంటి వాటికి 5 రోజుల్లో క్యాన్సర్ చికిత్స . ఆసుపత్రి సందర్శనలను తగ్గించడం,రోగి ఒత్తిడిని తగ్గించడం . దుష్ప్రభావాలు లేవు అన్ని వయసుల వారికి సురక్షితం , 90 ఏళ్ల వయస్సు గల రోగులకు కూడా సురక్షితంగా చికిత్స చేయవచ్చు . ఎం ఆర్ లైనాక్ తో ప్రపంచ క్యాన్సర్ సంరక్షణలో భారతదేశం ఒక పెద్ద ముందడుగు వేసింది . ఈ సాంకేతికత కచ్చితత్వం, భద్రతను మెరుగుపరచడమే కాకుండా ,ఒకప్పుడు నయం చేయడం అసాధ్యం అని భావించిన క్యాన్సర్లకు చికిత్స చేయడం ద్వారా రోగులకు ఆశను కూడా ఇస్తుంది," అని డాక్టర్ ప్రదీప్ కరుమంచి అన్నారు . భారతదేశంలో ఎం ఆర్ లైనాక్ కు మార్గదర్శకులుగా నిలవడం ఆంకాలజీలో ఒక గొప్ప ముందడుగును సూచిస్తుంది . ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్ ఇలాపురం , ఎం ఆర్ శ్రీధర్ రావు ,బాలకృష్ణ , నాగార్జున పాల్గొన్నారు .

## సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కమిటీ మొట్ట మొదటి కార్యవర్గ సమావేశం నిర్వహించనైనది.ఈ కార్యక్రమంలో మొదట ఇటీవల అకాల మరణం పొందిన నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ కు,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ సతీమణి గౌసియా హుస్సేని,మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర రావు మరణానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కార్యవర్గ సభ్యులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఇకనుంచి ప్రతి గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని, అదే విధంగా ప్రజాపాలన గావిస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ అన్ని వర్గాల ప్రజలు మెచ్చే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నారని ఈ కార్యక్రమాలను మనం ప్రతి గ్రామములో ప్రతి గడపకు చేరవేసే కార్యక్రమం తీసుకోవాలని, కార్యవర్గ కమిటీ సభ్యులు అందరూ క్రమశిక్షణతో జిల్లాలో పార్టీ బలోపేతం కొరకు కృషిచేయాలని కోరారు. మన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, మన కమిటీ నామమాత్ర కమిటీగా కాకుండా పనిచేసే కమిటీగా పేరు తీసుకురావాలని కోరారు. అన్ని మండలాలలో మండల అధ్యక్షులతో కలిసి బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం, ఇతర కమిటీల ఏర్పాటు, రాబోవు రోజుల్లో రానున్న జెడ్ పి టి సి,ఎంపిటిసి ఎన్నికలకు సమాయత్తం కావాలని కోరారు. ప్రస్తుతం జరుగుచున్న ఆర్ టి సి సమ్మెపై మాట్లాడుతూ, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వములో ఆర్ టి సి కార్మికులు చేసిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతును ఇచ్చామని,ప్రభుత్వం పట్ల సానుకూల దృక్పథములో వున్నదని, ఉద్యోగుల సంక్షేమం,ఆరోగ్య భద్రత లక్ష్యముగా పనిచేస్తున్నదని, ఆర్ టి సి సంస్థను నిర్వీర్యం అయ్యే పరిస్థితి నుండి ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సహచర మంత్రుల నాయకత్వములో సంస్థను లాభాల బాటలో తీసుకొనివచ్చారని, మహాలక్ష్మి పథకం ద్వారా ఇపుడిపుడే సంస్థ తన కాళ్ళ మీద నిలబడుతున్న తరుణములో ఉద్యోగులు సమ్మె చేయడం అటు ఆర్ టి సి సంస్థకు,ఇటు సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసే విధంగా వున్నదని, ఒకప్పుడు అనేక ఆర్థిక పరిపాలన ఇబ్బందులు ఎదుర్కొన్న టి జి ఎస్ ఆర్ టి సి ఈరోజు ప్రభుత్వ సహకారం, కార్మికుల అంకిత భావం కష్టపడే నైజం వల్ల ఒక బలమైన ప్రజా సంస్థగా ఎదిగిందని, ఇటువంటి తరుణములో కార్మికులు సమ్మెపై పునరాలోచించు కోవాలని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు మరియు అందరి ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి (వైశాఖ శుక్ల పక్ష దశమి తిథి ఏప్రిల్ 26) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పండుగల దినోత్సవం గా జి. ఓ. జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసినారు. ఈ సమావేశం నందు సభ్యులు పై విషయములపై చర్చించి,ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, మలీదు హైమావతి, వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, కాపా సుధాకర్, కళ్లెం వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శులు కిలారి అనిల్ కుమార్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కంచర్ల వెంకట నర్సయ్య, రామసహాయం హరిత రెడ్డి, పులిబండ్ల చిట్టిబాబు,దొడ్డా పుల్లయ్య, బానోతు రామమూర్తి, కమటాల రేణుక,కొప్పుల ప్రభావతి రెడ్డి,మహమ్మద్ హాఫీజుద్దీన్,పుచ్చకాయల సోమిరెడ్డి, గోవింద్ శ్రీనివాస్ అధికార ప్రతినిధులు కలవకుంట్ల గోపాలరావు, కర్నాటి రామారావు,పమ్మి అశోక్, బచ్చలకూర నాగరాజు, గంగిశెట్టి ప్రసాద్,కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టకి హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



**చింతకాని ఏప్రిల్ 23ప్రజా జ్యోతి ప్రతినిధి :**మండల పరిధిలోని నేరడ గ్రామంలో సీతారామ చంద్ర స్వామి వేణుగోపాలస్వామి వెంకటేశ్వర్ల స్వామి వాళ్ళ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసు కున్నారు ఈ కార్యక్రమంలో చింతకాని మండలం మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, మండల కార్యదర్శి వెంకట రామారావు, మాజీ మండల రైతు కన్వీనర్ పొనుగోటి రత్నాకర్, మండల యువజన విభాగం అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్ మండల నాయకులు గద్దం శ్రీను గారు ఆలస్యం శంకర్,చాట్ల సురేష్ ,ఆలస్యం మధు తదితరులు పాల్గొన్నారు

# దళిత రత్న పురస్కార గ్రహీత పమ్మి రవికి ఘన సన్మానం

- మహాత్మ జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సామాజిక చైతన్యం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రముఖ కళాకారుడు, సామాజిక కార్యకర్త పమ్మి రవిని 'దళిత రత్న' పురస్కారం వరించిన సందర్భంగా, మహాత్మ జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ ఆధ్వర్యంలో పమ్మి రవికి ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమైన వాతావరణంలో, సమాజ హితాన్ని కాంక్షించే పలువురు ప్రముఖుల సమక్షంలో జరిగింది.రాజ్యాంగ స్ఫూర్తితో సమాజసేవ చేయడం జరుగుతుంది.సన్మాన గ్రహీత పమ్మి రవి మాట్లాడుతూ, తనకు లభించిన 'దళిత రత్న' అవార్డు తనపై బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, "భారత రాజ్యాంగం మనకు అందించిన ఆశయాలు,స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే నా ప్రధాన లక్ష్యం. రాబోయే రోజుల్లో ఆట, పాటల మాధ్యమంగా ప్రజలను చైతన్యపరుస్తూ,కళ ఒక శక్తివంతమైన ఆయుధమని, దాని ద్వారా సామాజిక మార్పు సాధ్యమని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.సమాజ హితమే దళిత రత్న అవార్డు ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నా హృదయపూర్వక ధన్యవాదములు అని తెలిపారు. లక్ష్యంమహాత్మ జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పెల్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ, పమ్మి రవి చేస్తున్న సామాజిక సేవ, కళా ప్రస్థానం అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు.కుల వివక్షకు వ్యతిరేకంగా,సమానత్వ సమాజ నిర్మాణానికి పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో పమ్మి రవి కృషి అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని పమ్మి రవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పెల్లూరి విజయ్ కుమార్( వ్యవస్థాపక అధ్యక్షులు, మహాత్మ జ్యోతిరావు పూలే ఐడియాలజీ సొసైటీ)కత్తి నెహ్రూ,ఆకుల గాంధీ,డాక్టర్ జాపర్,అసఫ్ అలీ,ఈదయ్య,బసవయ్య,గ్లోరీ అలాగే, ఈ కార్యక్రమంలో కళాకారులు వెంకన్న, గురవయ్య, భద్ర, నందు, రాందాస్,తదితరులు పాల్గొని తమ కళా ప్రదర్శనలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విగ్రహ ప్రతిష్టకు హాజరైన అమ్మ పౌండేషన్ చైర్మన్ మల్లు నందిని



**చింతకాని ఏప్రిల్ 23ప్రజా జ్యోతి ప్రతినిధి :** నేరడ గ్రామంలో ఈరోజు జరిగిన శ్రీ సీతారామ చంద్రమూర్తి శ్రీ వేణుగోపాల స్వామి శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మల్లు నందిని విక్రమార్క. వారితోపాటు మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, నేరడ సర్పంచ్ దుసూరి నేతాజీ, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున,జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, మంకెన నాగేశ్వరరావు,మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వేర్పుల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఒలింపియాడ్ పరీక్షలలో నారాయణ విద్యార్థుల అద్భుత ప్రతిభ




**సత్తుపల్లి ఏప్రిల్23(ప్రజా జ్యోతి )**పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు లో గల నారాయణ విద్యార్థులు ఒలంపియాడ్‌లో విశేష ప్రతిభ కనబరిచి, దేశంలోనే తమ సత్తాను చాటిన ఘనత చోటు చేసుకుంది.హెచ్. ఝాన్సీ శ్రీ గ్రేడ్ 1 – ఆల్ ఇండియా 1వ ర్యాంక్,టి. దీక్షిత ఆల్ ఇండియా 5వ ర్యాంక్ ఆర్. యోగిత లక్ష్మి ఆల్ ఇండియా 3వ ర్యాంక్ పి. శ్రీనిధి (8వ తరగతి) – ఆల్ ఇండియా 4వ ర్యాంక్ సి స్నాప్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐ.ఎస్.ఎస్.ఓ,ఇంటెక్స్ పరీక్షలలో ఈ విద్యార్థులు క్యాంపస్ స్థాయిలోనే కాకుండా దేశవ్యాప్తంగా 1, 2, 3, 4 ర్యాంకులు సాధించి అద్భుత ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతి వేదికపై నిర్వహించిన కార్యక్రమంలో, సి స్నాప్స్ సంస్థ ప్రతినిధులు, తెలంగాణ నారాయణ విద్యాసంస్థల జి.ఎం గోపాల్ రెడ్డి చేత విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, గోల్డ్ మెడల్స్, బహుమతులు అందజేసి ఘనంగా సన్మానించారు.మొదటి స్థానం సాధించిన హెచ్. ఝాన్సీ శ్రీకి ల్యాప్‌టాప్‌ను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల ఖమ్మం జోన్‌కు చెందిన ఏజీఎం ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన తినుబండారాలను అందించాలి..మట్టా,మువ్వా



**సత్తుపల్లి ఏప్రిల్23(ప్రజా జ్యోతి )**ప్రజలకు నాణ్యమైన స్వీట్స్, పుట్టినరోజు కేకులు, తినుబండారాలు అందించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబులు అన్నారు. పట్టణంలోని పాత సెంటర్లో సునీల్ శెట్టి ,వందన దంపతులచే దర్శన్ పర్యవేక్షణలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.ఎల్.వి బెంగుళూర్ స్వీట్స్ , బేకరీనీ ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిశుభ్రమైన ముడి సరుకులను ఉపయోగించి,రుచికరమైన తీపి పదార్థాలు, రొట్టెలను అనుభవజ్ఞులైన వంట మేస్త్రీలతో తయారు చేయించి, రుచికరంగా తయారు చేయించి సరసమైన ధరలకు ప్రజలకు అందించి,అందరి మన్ననలు పొందాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, చిన్నారులు మనస్విని, తనస్విని, బేతుపల్లి సర్పంచ్ దొడ్డా రాజేంద్రప్రసాద్, చల్లగుండ్ల కిట్టు, బాల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్ దంపతులకు ఘన సన్మానం

- సన్మానించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



**బోనకల్, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి ):** గ్రామాలలో ప్రజా ప్రతినిధులు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. గురువారం బోనకల్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంద నాగరాజు కుమారుడి వివాహ వేడుకలకు ఆయన హాజరయ్యారు. వివాహ వేడుకల్లో బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోతు కొండ దంపతులు మంద కృష్ణమాదిగను మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసినానంతరం మందకృష్ణమాదిగ సర్పంచ్, ఉపసర్పంచ్ దంపతులను శాలువతో ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సేవలో సర్పంచ్ ,ఉప సర్పంచ్ దంపతులు చేస్తున్నకృషిని మంద కృష్ణమాదిగ అభినందించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధి కోసం ప్రజా ప్రతినిధులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గుండపునేని సుధాకర్ రావు , తెల్లాకుల రజిని, అశోక్, కొండ , గ్రామ పెద్దలు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీరు తాగేందుకు వెళ్లి....చెరువులో కూరకపోయి ఊపిరాడక మృతి చెందిన గేదె



**నేలకొండపల్లి, ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి:**వేసవి లో దాహార్తి తీర్చుకునేందుకు చెరువు లోకి దిగిన గేదె చెరువు మట్టిలో కూరకపోయి.. ఊపిరాడక మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. బాధితుడు కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన భూక్యా రాములు అనే రైతు కు చెందిన గేదెలతో పాటు మరి కొంత మంది రైతుల గేదేలు రోజు మాదిరిగానే గురువారం కూడ మేతకు వెళ్లాయి. మధ్యాహ్నం ఎండ తీవ్రత ను తట్టుకోలేక నీరు తాగేందుకు చెరువు మాధారం చెరువులో కి దిగాయి. అన్ని గేదెలు నీళ్లు తాగి ఒడ్డుకు చేరాయి. కానీ అందులో రాములు కు చెందిన గేదె నీళ్లలో కూరకపోయింది. ఊపిరాడక గేదె చెరువులోనే మృతి చెందింది. దీంతో చెరువుమాధారం చెరువులో కి దిగాయి. అన్ని గేదెలు నీళ్లు తాగి ఒడ్డుకు చేరాయి. కానీ అందులో రాములుకు చెందిన గేదె నీళ్లలో కూరకపోయింది. ఊపిరాడక గేదె చెరువులోనే మృతి చెందింది. దీంతో రైతుకు దాదాపు రూ.70 వేల వరకు నష్టం జరిగినట్లు బాదితుడు తెలిపారు.

## ఆర్టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించండి

- సమ్మెను విరమింప జేయండి
- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఆర్టిసి కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సమ్మెను –విరమింపజేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ గురువారం ప్రకటనలో తెలిపారు. 2019లో ఆర్టిసి కార్మికులు 52 రోజులు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేశారని ఇప్పుడు అవే సమస్యల పరిష్కారానికి సమ్మె చేస్తున్నారన్నారు. అప్పుడు సమ్మెకు కాంగ్రెస్ మద్దతునిచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు –స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను మేము అధికారంలోకి రాగానే చేపడతామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దానిని పక్కదారి పట్టించే ప్రయత్నం ఎందుకు చేస్తుందన్నారు.ప్రభుత్వ తీరు పట్ల కార్మికులు మనో వేదనకు గురై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారని ఇందుకు వరంగల్ జిల్లా నర్సంపేట బస్టాండ్ ఎదుట ఆర్టిసి డ్రైవర్ నిప్పంటించుకుని –ఆత్మహత్యాయత్నానికి పాల్పడడమే ఇందుకు నిదర్శనమన్నారు.ఎవరికి సంబంధించి వైద్య ఖర్చులన్నీ కూడా ప్రభుత్వమే భరించాలని సూచించారు భవిష్యత్తులో దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఆర్టిసి కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. లేని పక్షంలో కార్మికులతో పాటు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

